ఆరోగ్యశ్రీ ద్వారా మరిన్ని మెరుగైన సేవలు

- పరిమితి పెంపుతో పేదలకు మరింత ప్రయోజనం

- కార్పొరేషన్ కమిషనర్ జె. వెంకటరావు

విశాలాంధ్ర - కాకినాడ : వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య సేవలు పొందే పరిమితిని ప్రభుత్వం రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచిందని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జె. వెంకటరావు చెప్పారు. ఇప్పటికే అనేక వైద్య సేవలను ఆరోగ్యశ్రీలో చేర్చిన ప్రభుత్వం ఇప్పుడు వైద్య సేవల

పరిమితిని కూడా పెంచడం వల్ల పేద ప్రజలకు ఎంతో ప్రయోజనకరమన్నారు. స్థానిక జగన్నాథపురం 25వ డివిజన్ పరిధిలోని న్యూ మున్సిబ్ జంక్షన్ సచివాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతిక శుక్ల ఆదేశాల మేరకు ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని కమిషనర్ వెంకటరావు మంగళవారం పర్యవేక్షించారు. అక్కడకు వచ్చిన ఆరోగ్యశ్రీ లబ్ధిదారులతో కమిషనర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ కార్పొరేషన్ పరిధిలో 83 వేలమంది లబ్ధిదారులు ఆరోగ్యశ్రీ కార్డులకు అర్హులుగా గుర్తించారన్నారు. సుమారు 74 వేల కొత్త ఆరోగ్య శ్రీ కార్డులు వచ్చా యన్నారు. వీటిలో 56 వేల కార్డులను ఇప్పటికే పంపిణీ చేశామని కమిషనర్ చెప్పారు. అతి త్వరలోనే మిగిలిన కార్డుల పంపిణీ ప్రక్రియ కూడా పూర్తి చేస్తామన్నారు. ఆయన వెంట ఎంహెచ్‌వో డాక్టర్ పృథ్వీచరణ్, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ఆటో యూనియన్ సభ్యుల శ్రమదానం

విశాలాంధ్ర - జగ్గంపేట : మండల కేంద్రమైన జగ్గంపేట గోకవరం రోడ్డు ఆటో యూనియన్ సభ్యులు మంగళవారం శ్రమదానం చేశారు. జగ్గంపేట నుండి గోకవరం వెళ్ళే రోడ్డులో ఉన్న పోలవరం కాలువ బ్రిడ్జి పై గోతులు పడటంతో వాహన దారులు ప్రమా దాలకు గురవుతున్నారు. ఆటోలు, ద్విచక్ర వాహనాలు రిపేరుకు

గురవుతున్నాయి. వాటిని నివారించేందుకు గోకవరం రోడ్డు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కంకర, సిమెంట్‌తో ఆ గోతులను పూడ్చి సేవా దృక్పథాన్ని చాటు కున్నారు. వారి సేవను పలువురు వాహనదారులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్ర మంలో ఆటో యూనియన్ నాయకులు కిలపర్తి వీరబాబు, తదితర సభ్యులు పాల్గొన్నారు.

పుష్ప తరహాలో గంజాయి తరలింపు

-పోలీసులు పట్టివేత, 370 కేజీల స్వాధీనం

-ఇద్దరి అరెస్ట్

విశాలాంధ్ర - జగ్గంపేట : పుష్ప సినిమా తరహాలో గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న వారిని జగ్గంపేట పోలీసులు పట్టుకున్నారు. ఆ వివరాలను సీఐ లక్ష్మణరావు మంగళవారం మీడియాకు వెల్లడించారు.

హర్యానాకు చెందిన ఇబ్రహీం, జూన్డ్ అనే ఇద్దరు వ్యక్తులు ఒరిస్సాలోని చిత్రకొండ గ్రామంలో మోటు అనే వ్యక్తి వద్ద 370 కేజీల గంజాయిని కొనుగోలు చేసి తరలిస్తున్నారన్నారు. తమకు వచ్చిన సమాచారం మేరకు మండలంలోని రామవరం జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న హర్యానా, రాజస్థాన్ దాబా హొటల్ వద్ద అగి ఉన్న కంటైనర్ లారీని తనిఖీ చేశామన్నారు. కంటైనర్‌లో ప్రత్యేక అర తయారు చేసి, ఆ అరలో గంజాయిని తరలిస్తున్నారని సీఐ తెలిపారు. ఆ గంజాయిని స్వాధీనం చేసుకుని, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. మోటు అనే వ్యక్తి ఈ గంజాయిని ముందు రోజు గండేపల్లి మండలం మురారి గ్రామంలోని పోలవరం కెనాల్ వద్ద తీసుకువచ్చి తుప్పల్లో దాచి ఇద్దరు వ్యక్తులకు సరుకు అప్పగించినట్టు చెప్పారు. ఇబ్రహీం, జూన్డ్ ఇద్దరు మహారాష్ట్రకు చెందిన సీక్రెట్ అరతో ఉన్న కంటైనర్ లారీలో ఈ గంజాయిని నింపుకొని తరలిస్తుండగా మార్గం మధ్యలో పట్టుకున్నట్టు తెలిపానెరు. వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ 7 లక్షల 50వేల రూపాయలు ఉంటుందన్నారు. గంజాయి తరలిస్తున్న కంటైనర్ లారీని, మూడు సెల్ ఫోన్లు, 1500 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నా మన్నారు. వీరిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి గంజాయి సరఫరా చేసిన మోటు అనే వ్యక్తి పరారీలో ఉన్నాడని త్వరలో అతన్ని అరెస్టు చేస్తామన్నారు.

ఉప్పలగుప్తం తహసీల్దార్‌గా మల్లికార్జున రావు

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : ఉప్పలగుప్తం మండల తహసీల్దారుగా టి.మల్లికార్జునరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మచిలీపట్నం కలెక్టరేట్లో ఏవోగా పనిచేస్తూ ఎన్నికలు బదిలీలో భాగంగా తహసీ ల్దారుగా ఇక్కడికి వచ్చారని తెలిపారు. ఇప్పటివరకు ఇక్కడ తహసీల్దారుగా బాధ్యతలు నిర్వహించిన జవ్వాది వెంకటేశ్వరి భీమవరం జిల్లా ఆకివీడు తహసీల్దారుగా బదిలీపై వెళ్లారు.

ఘనంగా చల్లా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఆలమూరు : మండల కేంద్రమైన ఆలమూరులో చల్లా ఫాలోవర్స్ ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్ ఆర్సిపి రాష్ట్ర సేవాదళ్ సంయుక్త కార్యదర్శి, డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. 400 మంది మహి ళలు, వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ముందుగా ఆయన

నివాసం వద్ద పలువురు రాజకీయ నాయకులు, యువత కలిసి భారీ కేక్ కట్ చేసి పూలమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చల్లా కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న సుమారు 400 మంది మహిళలు, వృద్ధులకు కలిపి దుప్పట్లు, నూతన వస్త్రాలను అందజేశారు. చల్లా నానాజీ,ఉప సర్పంచ్ చల్లా సీతామహాలక్ష్మి భూషణం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రజకుల బల్లల పూజ

విశాలాంధ్ర - ముమ్మిడివరం : మండల పరిధిలోని ఠాణేలంకలో రజకులు మంగళవారం సాంప్రదాయ బద్ధంగా బల్లలకు పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించారు. గ్రామంలోని కస్పాలోని వారి నివాసాల నుండి వారంతా భాజా భజంత్రీలతో భారీ బాణసంచ కాల్పులతో గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ బలుసులమ్మతల్లి అమ్మవారి ఆలయానికి వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ పెద్దలు, గ్రామస్తులు, ప్రజలు, భక్తులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విజ్ఞాన్ మహోత్సవ్‌లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం (గుంటూరు) వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ నందు ఫిబ్రవరి 1 నుంచి 3 వరకు జరిగిన నేషనల్ లెవెల్ యూత్ ఫెస్టివల్ (విజ్ఞాన్ మహోత్సవ్)లో ఆదిత్య ఇంజనీరింగ్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చి పలు మెడల్స్ సాధించారు. మెకానికల్ విభాగానికి

చెందిన కె. దుర్గాప్రసాద్ 400 మీటర్ల రన్నింగ్ రేస్‌లో మొదటి స్థానం (స్వర్ణ పతకం), 800 మీటర్ల రన్నింగ్ రేస్‌లో రెండవ స్థానం (వెండి పతకం), పెట్రోలియం విభాగానికి చెందిన టి. మెహెరి 3000 మీటర్ల రన్నింగ్ రేస్‌లో మూడవ స్థానం (కాంస్య పతకం), 4ఐ400 రిలే రేస్ నందు మొదటి స్థానం (స్వర్ణ పతకం),ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన డేటా సైన్స్ విభాగానికి చెందిన జి వర్ష లాంగ్ జంప్ ఈవెంట్‌లొ రెండవ స్థానం (వెండి పతకం) మరియు 800 మీటర్ల రన్నింగ్ రేస్‌లో మూడవ స్థానం(కాంస్య పతకం) సాధించారు. కంప్యూటర్ బ్రాంచ్‌లో ద్వితీయ సంవత్సరం చదువుతున్న గడి కొయ్య ధ్రువిత్ అనే విద్యార్థి వక్తృత్వ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డోలా సంజయ్, ఎస్ తెలియజేశారు. విజేతలను, శిక్షణ ఇచ్చిన కోచ్ అఖిల్, దీపికలను కళాశాల ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం. శ్రీనివాసరెడ్డి, డాక్టర్ డోలా సంజయ్, కళాశాల సాంస్కృతిక శాఖ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ తెలుగు నీలిమ, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి ప్రతాప్ రెడ్డి అభినందించారు.

అభ్యర్థనలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి

కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

విశాలాంధ్ర - కాకినాడ : ఎలక్ట్రోరల్ రోల్ పై వచ్చిన అభ్యర్థనలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్క రించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిణి డాక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. ఎన్నికల సన్నద్ధత, ఎలక్ట్రోరల్ రోల్ పై మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్ ఆదిత్య వివిధ నియోజకవర్గాల ఈఆర్వోలతో కలిసి సమీక్షించారు. ఫాం 6, 7, 8 దరఖాస్తుల పరిష్కారం, తుది ఓటర్ల జాబితాలోని సమస్యలు, మార్పులు చేర్పులు, 18-19 ఓటర్ల వివరాలు, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు, ఎన్నికల సిబ్బందికి శిక్షణ, పోలింగ్ కేంద్రాలు, ఈవీఎంలు, వీవీపాడ్స్

స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలు, సెక్టోరియల్ సిబ్బంది నియామకం, శిక్షణ, మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఖాళీల భర్తీ వివరాలు వంటి అంశాలపై ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఈఆర్వో అప్రమత్తుతో విధులు నిర్వర్తించాలన్నారు. తప్పని సరిగా ఎన్నికల కమిషన్ నిబంధనలు అమలు చేయాలన్నారు.

జనవరి 22న ముద్రించిన తుది ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరాలు మార్పులు, చేర్పులు, బదలాయింపు వంటి అంశాలకు సంబంధించిన ఫారం 6, 7, 8లను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని పరిష్కరించా లన్నారు. ప్రతి మండలా నికి ఒక మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు వివరాలు అందించాలని కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. సమావేశంలో ఇన్చార్జి డీఆర్వో, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, కాకినాడ కమిషనర్ జె.వెంకటరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సహచట్టం ముసుగులో ఘరానా దోపిడీకి యత్నం

సర్పంచుల తిరుగుబాటుతో పరార్

విశాలాంధ్ర - అమలాపురం : సమాచార హక్కు చట్టం కొందరికి చుట్టంగా మారుతోంది. కొందరు చట్టం ద్వారా నిజాలు వెలికి తీస్తుంటే కొందరు అక్రమార్కులు మాత్రం దీన్ని అడ్డం పెట్టుకుని సొమ్ములు చేసుకుంటున్నారు. ఇదే కోవకు చెందిన ఒక జంట అమలాపురం వచ్చి ఒక అధికారిని బ్లాక్ మెయిల్ చేస్తూ సర్పంచులకు అడ్డంగా దొరికిపోయి భంగపాటుకు గురయ్యారు. మంగళవారం అమలాపురం ఎంపిడిఓ కార్యాలయానికి ఒక జంట వచ్చి అర్జెంట్‌గా మాట్లాడాలని మండల సర్పంచులు అంతా ఎంపిడిఓతో మాట్లాడుతుండగా బయటకు వెళ్లిపోవాలని గద్దించారు. దానికి మనస్తాపానికి గురైన సర్పంచులు ఇది మంచి విధానం కాదని అనడంతో వారితో వాగ్వివాదానికి దిగిన ఆ జంట మేము సమాచార హక్కు ద్వారా మీరు ఎంతెంత కాజేస్తున్నారో మాకు తెలుసునని మీ బండారం బయటపెడతామని బెదిరిచటంతో అవక్కయిన సర్పంచులు వీరిపై విచారించటంతో వారు పశ్చిమ గోదావరి జిల్లా నిడమర్రుకి చెందిన సంకెళ్ళ రాంబాబు, బైనాలపు దుర్గలుగా గుర్తించారు. వారు సమాచార హక్కు చట్టం కార్యకర్తలు అని చెప్పి పలుచోట్ల బెదిరింపులు చేసి డబ్బులు గుంజుతారని తెలియడంతో ఆగ్రహంతో సర్పంచులు రాంబాబు, దుర్గలపై విరుచుకుపడ్డారు. దీనితో ఇరుపక్షాలు పరస్పరం కేకలు వేసుకోవటంతో వివాదం పట్టణ పోలీస్ స్టేషన్‌కి చేరింది. సర్పంచులు చిందాడ గరువు సర్పంచ్ పోనకల గణేష్, సమనస సర్పంచ్ పరమట శ్యామ్‌ల నాయకత్వంలో రాంబాబు, దుర్గలపై చర్య తీసుకోవాలని వారు ఫిర్యాదు చేసారు. దీనితో రాంబాబు, దుర్గలు అక్కడ నుండి ఉడాయించారు. ఈ విషయం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

నాణ్యమైన కిలో బియ్యం రూ.29లకే కేంద్రం పంపిణీ

విశాలాంధ్ర - మండపేట : మార్కెట్లో బియ్యం ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో ధరలకు కళ్లెం వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుని నాణ్యమైన సన్నరకం బియ్యం తక్కువ ధరకే అందజేయనుందని అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉపాధ్యక్షుడు కోన సత్యనారాయణ తెలిపారు. భారత్ బ్రాండ్ పేరిట ఒక కిలో బియ్యాన్ని కేవలం రూ.29లకే విక్రయించాలని నిర్ణయించిందన్నారు. తొలివిడతలో ఎఫ్‌సీఐ నుంచి సేకరించిన 5లక్షల టన్నుల బియ్యాన్ని

రిటైల్ అవుట్‌లెట్స్ నేషనల్ అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (నాఫెడ్), నేషనల్ కో-ఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఎన్‌సీసీఎఫ్, కేంద్రీయ బాండార్ ద్వారా 5, 10 కేజీల ప్యాకెట్లను సబ్సిడీతో అందివ్వనుందన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గోధుమపిండి (రూ.27.5), పప్పుధాన్యాలను (రూ.60) భారత్ ఆటా, భారత్ దాల్ పేరుతో సామాన్య ప్రజలకు తక్కువ ధరలకే అందిస్తోందన్నారు. ఈ బియ్యాన్ని ఎవరైనా ఎక్కువ ధరకు విక్రయించేందుకు యత్నించినా బ్లాక్ మార్కెట్‌కు తరలించేందుకు ప్రయత్నించినా కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు.

సర్పంచ్‌ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఉండ్రాజవరం: రాష్ట్ర సర్పంచుల సంఘం చలో అసెంబ్లీ పిలుపుమేరకు మండలం నుండి సర్పంచులు హాజరు కాకుండా గృహనిర్బంధాలు, మహిళా పోలీసు ద్వారా సర్పంచులకు నోటీసులు అందజేశారు. తమ న్యాయపరమైన 16 డిమాండ్లను

పరిష్కరించకుండా, గృహ నిర్బంధం విధించడం రాష్ట్ర ప్రభుత్వ పిరికిపంద చర్య అని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యదర్శి కరుటూరి నరేంద్రబాబు ఎద్దేవా చేశారు. తాడిపర్రు సర్పంచ్ నరేంద్రబాబు స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివిధ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉండ్రాజవరం మండల సర్పంచ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు, కే సావరం సర్పంచ్ ఎస్. రామకృష్ణ మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ ద్వారా సర్పంచులకు సంక్రమించిన అధికారాలను కాలదన్నేలా సచివాలయ సిబ్బంది ఏర్పాటు చేయడం ప్రభుత్వ దుర్బుద్ధిని తెలియజేస్తుందన్నారు.

వాటర్ ట్యాంకుకు శంకుస్థాపన

విశాలాంధ్ర- గోకవరం: గోకవరం మండలంలోని రంప ఎర్రం పాలెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ 60 వేల లీటర్ల సామర్థ్యం గల ఈ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి జలజీవన్ మిషన్ నిధుల నుండి 24 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు తెలిపారు. రెండు నెలల్లో పూర్తికానున్న ఈ వాటర్ ట్యాంక్ నిర్మాణం వల్ల ఎర్రంపాలెం గ్రామస్తులకు దాహార్తి తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హర్షిత ప్రకాష్, ఉప సర్పంచ్ దాకారపు ధర్మరాజు, వైకాపా కన్వీనర్ పాటి రాంబాబు, మాజీ సర్పంచ్ దాసరి చినబాబు, వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు, టిడిపి నాయకులు ఉంగరాల రాము, సత్యం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ విరాళాల సేకరణ

విశాలాంధ్ర - సామర్లకోట : కార్మిక పక్షపాతి భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజల కొరకు పనిచేస్తుందని, అలాంటి పార్టీని ప్రజలే బ్రతికించుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలకు సిపిఐ విరాళాలు సేకరణ రాష్ట్ర కమిటీ

పిలుపులో భాగంగా కాకినాడ జిల్లాలో ప్రతిరోజు ఇంటి ఇంటికి, షాపుల వద్దకు వెళ్లి విరాళాలు సేకరిస్తున్నట్టు మధు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 25వ తేదీన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగ ప్రభాకర్ ప్రారంభించారని ఆయన తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలందరూ చైతన్యంగా ఉండి ఈ ఐదు సంవత్సరాలపాటు ప్రజలను దోపిడీ చేసిన బిజెపి, వైసిపిలను ఓడించాలన్నారు. రాష్ట్రానికి బిజెపి అన్యాయం చేసిందని, బిజెపికి మద్దతు ఇస్తున్న పార్టీలను కూడా ప్రజలు తిరస్కరించాలని మధు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్ది రెడ్ల సత్యనారాయణ, మడగల రమణ, అర్జున్ రావు, ఆనంద్ రావు, రఘు, సుబ్బయ్యమ్మ, అప్పయ్యమ్మ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురం మండల పరిషత్ అధికారిగా రమేష్

విశాలాంధ్ర - గోపాలపురం : గోపాలపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కె. రమేష్ మంగళ వారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఈయన తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేసి ఎన్నికల బదిలీల్లో భాగంగా గోపాలపురం ఎంపీడీవోగా నియమితులయ్యారు. ఇప్పటివరకు ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన ఆర్.

శ్రీదేవి తూర్పుగోదావరి జిల్లా మండపేట ఎంపీడీవోగా బదిలీపై వెళ్లారు. గోపాలపురం ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన కే. రమేష్‌ను ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ మండల పరిషత్ అభివృద్ధి కొరకు అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు సహకారంతో కృషి చేస్తానన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో ఫొటోలు తొలగించాలి

విశాలాంధ్ర - అనపర్తి : ప్రభుత్వ కార్యాలయాల్లో, భవనాల పైన నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మెల్యే ఫోటో, పేరు పెట్టడంపై మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆక్షేపణ వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక ఏరియా ఆసుపత్రి ఆవరణలో

నల్లమిల్లి మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్ 7వ తేదీన జిల్లా వైద్య సమన్వయ అధికారిని సమాచార హక్కు చట్టం నిబంధనల మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే ఫోటో, పేరు పెట్టడంపై సమాచారం కోరడం జరిగిందని తెలిపారు. కానీ 30 రోజుల్లో సమాచారం ఇవ్వాల్సిన అధికారులు 50 రోజుల తర్వాత ఆస్పత్రి కమిటీ తీర్మానం మేరకు పేరు, ఫోటోలు పెట్టడం జరిగిందని సమాచారం ఇచ్చినట్లు నల్లమిల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు తమలంపూడి సుధాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కర్రి వెంకటరామారెడ్డి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

9న చాగల్లుకు షర్మిల

విశాలాంధ్ర - చాగల్లు : మండల కేంద్రం చాగల్లు గ్రామంలో ఈనెల 9వ తేదీన శుక్రవారం ఉదయం 9 గంటలకు రచ్చబండ కార్యక్రమా నికి రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షు రాలు వైయస్ షర్మిల హాజరు కానున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా రచ్చబండ నిర్వహించే సభా స్థలాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలు మంగళవారం పరిశీలించారు.

IN THE COURT OF THE II ND ADDITIONAL DISTRICT & SESSIONS JUDGE (MACT) AMALAPURAM : EAST GODAVARI DISTRICT
M.V.O.P.NO. 44/2023
Between:
Abed Fate Munnisa and others
(3rd petitioner being minor represented by his mother and natural guardian Abed Fate Munnisa P1) .... Petitioners
And
Rayudu Durga Prasad and others .... Respondents
Notice to Respondent:
R1: Rayudu Durga Prasad, S/o Srinivas, Age 17 years, Door No: 1-52, near Nagendraswamy Temple, Pedapatnam, Mamidikuduru Mandal, Pin: 533 249 (Rider cum owner of Pulsar Motor cycle bearing Regd. No: AP 39 NB 3575).
R2: Rayudu Srinivas, S/o Chandra rao, Age 45 years, Door No: 1-52, near Nagendraswamy Temple, Pedapatnam, Mamidikuduru Mandal, Pin: 533 249(Father of the Rider cum owner of Pulsar Motor cycle bearing Regd. No: AP 39 NB 3575)
R3. Gosangi Vamsi, S/o Veerababu, Age not known, Door No: 4-45, near church, Kadali, Razole Mandal, E. G. Dt., (Insured of Pulsar Motor cycle bearing Regd. No: AP 39 NB 3575)
In the above **M.V.O.P N.O. 44/2023** the 1st, 2nd and 3rd respondents hearing date stand posted to **28.02.2024** at **10.30** AM before the 2nd additional district and sessions Judge Amalapuram, E. G. Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex party in your absence.
Hearing date: **28.02.2024**
N.RAJASEKHAR, B.A.B.L.,
ADVOCATE
AMALAPURAM-533201, E.G.Dt., A.P.
Cell: 9849193665,9618466665
Amalapuram Dt.**03.02.2024**

IN THE COURT OF THE II ND ADDITIONAL DISTRICT & SESSIONS JUDGE (MACT) AMALAPURAM : EAST GODAVARI DISTRICT
M.V.O.P.NO. 26/2023
Between:
Kathula Rama Lakshmi and others .... Petitioners
And
Pothula Srinivasarao and others .... Respondents
Notice to Respondent:
R1. Pothula Srinivasa Rao, S/o. Veerababu, Hindu, Age 36 Years, Near Rothula Kalyanamandapam, Kothapeta, Rajamahendravaram Urban, E.G. Dt., Pin : 533 223, (Driver of Bolero Van bearing Regd. **No : AP 39 TS 7854)**
In the above **M.V.O.P N.O. 26/2023** the 1st respondent hearing date stand posted to **21.02.2024** at **10.30** AM before the 2nd additional district and sessions Judge Amalapuram, E. G. Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex party in your absence.
Hearing date: **21.02.2024**
N.RAJASEKHAR, B.A.B.L.,
ADVOCATE
AMALAPURAM-533201, E.G.Dt., A.P.
Cell: 9849193665,9618466665
Amalapuram Dt.**03.02.2024**

IN THE COURT OF THE II ND ADDITIONAL DISTRICT & SESSIONS JUDGE (MACT) AMALAPURAM : EAST GODAVARI DISTRICT
M.V.O.P.NO. 16/2023
Between:
Mallula Mangayamma and others .... Petitioners
And
Pechetti Hemanth Kumar and others .... Respondents
Notice to Respondent:
R3. Chiluvuri Rajani, W/o Satya narayana Raju, Age Not Known, D No: 2-11-29, Sivaraopeta, Bhimavaram,, W. G. Dt., Pin: 534 201 (Insured of Lorry bearing Regd. No: AP 37 TA 6229)
In the above **M.V.O.P N.O. 16/2023** the 3rd respondent hearing date stand posted to **25.03.2024** at **10.30** AM before the 2nd additional district and sessions Judge Amalapuram, E. G. Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex party in your absence.
Hearing date: **25.03.2024**
N.RAJASEKHAR, B.A.B.L.,
ADVOCATE
AMALAPURAM-533201,
E.G.Dt., A.P.
Cell: 9849193665,9618466665
Amalapuram Dt.**03.02.2024**

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

లాల్ నీల్ ఐక్యతతోనే దళిత హక్కుల పరిరక్షణ

డిహెచ్‌పిఎస్ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర- రాజమండ్రి : కేంద్ర, రాష్ట్ర పాలకులు దేశంలో దళిత, బడుగు బలహీన వర్గాల వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారని ఇటువంటి నేపథ్యంలో పేద ప్రజల కోసం పోరాడే కమ్యూనిస్టులు దళిత జాతి కోసం పోరాడే దళిత సంఘాలు లాల్ నీల్ ఏకమై పోరాడినప్పుడే దళిత హక్కులు పరిరక్షించబడతా

యని ప్రముఖ న్యాయవాది బార్ మెంబర్ ముప్పాళ్ళ సుబ్బారావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ రాష్ట్ర డైరీని సుబ్బారావుతో పాటు దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజమండ్రి బార్ అసోసియేషన్ అధ్యక్షులు జివి వి బి రాజు, కార్యదర్శి ప్రధాన కార్యదర్శి కవి హనుమంత రావు, న్యాయవాదుల శాఖ సురేష్, కే సోమశేఖర్, ఎస్. లక్ష్మణరావు, ముప్పాళ్ళ విశాల్ స్ఫూర్తి, సిపిఐ నగర కార్యదర్శి వి. కొండలరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ సామాజిక వివక్షలు రూపుమాపేందుకు సాగుతున్న ఉద్యమాలకు ఉద్యమ కరదీపిక గా ఈ డైరీ ఉపయోగపడుతుందన్నారు

భారతీయ పొగాకుకు గుర్తింపు

విశాలాంధ్ర-దేవరపల్లి: అంతర్జాతీయ పొగాకు మార్కెట్లో భారతదేశంలో పండించే పొగాకుకు మంచి గుర్తింపు ఉందని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులపై ఉందని పొగాకు బోర్డ్ చైర్మన్ యశ్వంత్ కుమార్ పేర్కొ న్నారు. మంగళవారం గోపాల పురం, దేవరపల్లి పొగాకు వేలం

కేంద్రాల పరిధిలో గల పొగాకు తోటలను పొగాకు క్యూరింగ్ విధానం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నాయ గూడెంలోని పిన్నమనేని మధుమోహన్ వ్యవసాయ క్షేత్రంలో బే రన్ నా వద్ద మంగళవారం జరిగిన రైతు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్.ఎల్.ఎస్ పొగాకుకు అంతర్జాతీయ స్థాయిలో మంచి ఇమేజ్ ఉందని, దాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. బేరం రైతులు తుఫాను తదితర విపత్కర పరిస్థితులు ఎదుర్కొని మానసిక ధైర్యంతో పొగాకు ఉత్పత్తి చేశారని అన్నారు. గత సంవత్సరం ఎన్ ఎల్ ఎస్ ఏరియాలో 55 మిలియన్ల కిలోలు పొగాకు ఉత్పత్తి అయ్యిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సంగాయిగూడెం గాంధీనగరం చిన్నాయగూడెం కన్నాయిగూడెం ఎర్నగూడెం కృష్ణం పాలెం పొగాకు తోటలను క్యూరింగ్ విధానం పరిశీలించారు. రాజమహేంద్రవరం పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్ ఆదిశేషయ్య అధ్యక్షత జరిగిన సమావేశంలో గోపాలపురం వేలం కేంద్రం సూపరిండెండెంట్ అమిల్ డి శ్యామ్ దేవరపల్లి పొగాకు వేలం కేంద్రం సూపరింటెండెంట్ టి ఎల్ కే ప్రసాద్ ఎస్ జీవోలు హేమ స్మిత, శివకుమార్, గోపాలపురం టొబాకో బోర్డు రైతు సంఘం అధ్యక్షులు పిన్నమనేని మధుమోహన్, రైతు నాయకులు గడ మురళి, అజిత్ కుమార్, కాట్రగడ్డ శ్రీనివాస చౌదరి, గడ నరసింహారావు, నందమూరి సత్యనారాయ ఇల్లూరి రాంబాబు పరిమి జగదీష్, రైతు ప్రముఖులు పాల్గొన్నారు.

తూకంలో తేడా వస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-దేవరపల్లి:నిత్యావసర వస్తువులు తూకంలో గాని ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరలు అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ బి ఎస్ వి సాయిరాం పేర్కొన్నారు. దేవరపల్లి మండలం రామన్నపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థు లకు తూనికలు కొలతలపై అవగా

హన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి ఎస్ వి సాయిరాం మాట్లాడుతూ కొనుగోలుదారులు మోసపోకుండా వారికి తమ శాఖ అవగాహన సదస్సులు నిర్వహిస్తుందన్నారు. ముఖ్యంగా సంతలలో షాపింగ్ మాల్స్‌లో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. సంతలలో షాపింగ్ మాల్స్ లో కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని ఆయన తెలిపారు. తూనికలు, కొలతల శాఖ కొవ్వూరు డివిజన్ ఇన్‌స్పెక్టర్ జీవీ ప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలుదారులకు ఏ విధమైన సందేహాలున్నా తమను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రేమ కుమారి, విష్ణుభట్ల శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

కృత్రిమ మేధస్సుపై సెమినార్

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం యర్నగూడెం హైస్కూల్ విద్యార్థులకు సామాజిక విశ్లేష కులు,మోటివేషనల్ స్పీకర్ సుంకవల్లి సత్తిరాజు "కృత్రిమ మేధస్సు" పై ఒక సెమినార్ నిర్వ హించారు. ఈ సందర్భంగా సుంకవల్లి సత్తిరాజు మాట్లాడుతూ అనాగరికంగా జీవించిన



స్థాయి నుండి ఆధునిక యుగం వరకు సాగిన మానవ జీవన ప్రస్థానంలో చోటుచేసుకున్న పరిణామాలను వివరిస్తూ, మానవుని ఆలోచనలకు, తెలివి తేటలకు "ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్" పరాకాష్టగా అభివర్ణించారు. సాంకేతిక ప్రపంచంలో పెను విప్లవానికి నాంది పలికిన" కృత్రిమ మేధస్సు" పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని, భవిష్యత్తులో మానవ శక్తి స్థానంలో యాంత్రిక శక్తి ప్రవేశించనున్నదని, కృత్రిమ మేధస్సు వలన లాభాలతో పాటు అనేక నష్టాలు కూడా పొంచి ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఏజ్ రివర్సింగ్, హ్యూమన్ బ్రెయిన్ కు సంబంధించిన చిప్ ట్రాన్స్ ప్లాంటేషన్ వంటి ప్రక్రియలపై పరిశోధనలు కొనసాగుతున్నాయని వీటి వలన జరగబోయే పరిణామాలు ఊహాతీతంగా ఉంటాయని వివరించారు. నేటి కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

బీచ్‌లో గంజాయి బ్యాచ్ హల్‌చల్

- వాహనదారులపై దాడి

- పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : బ్లేడ్ బ్యాచ్ విన్నాము, చెడ్డి గ్యాంగ్ విన్నాము అదికూడా ఎక్కడో కానీ తీరంలోనే ఒక గంజాయి బ్యాచ్ హల్‌చల్ చేస్తుందని ఒకరు ఫిర్యాదు చేస్తే గాని తెలియలేదు. బాధితుడు స్నేహితుడు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. ఉప్పాడకు చెందిన ఒక వ్యక్తి సోమవారం తెల్లవారు జామున 3గంటలకు తన సోదరుడు వస్తుంటే తీసుకురావడానికి కాకినాడ బీచ్ రోడ్ మీదుగా ప్రయాణం అయ్యారు. ఎస్పీ జీ ఎల్ దాటిన తర్వాత ఒక్కసారిగా కొంతమంది యువకులు తనను అడ్డగించారని, తన దగ్గర ఉన్న నగదు తీసుకొని, తనని రాళ్లతో గాయపరిచారని చెప్పారు. ఇంతటితో ఆగకుండా తనపై హత్యాయత్నం కూడా చేయడానికి వారు సిద్ధం అవుతుండగా ఒక్కసారిగా వాళ్ళ నుండి తప్పించుకుని ఉప్పాడ వైపుగా పరుగుపెట్టుకొని వచ్చేసానని బాధితుడు తన స్నేహితుడికు తెలిపారు. అనంతరం 30మందితో దాడి జరిగిన ప్రదేశానికి వెళ్లగా అప్పటికే వారు పరారు అయ్యారని తెలుస్తోంది. వీరు గతంలో కూడా కాకినాడ హార్బర్ సమీపంలో ఇదే విధంగా వ్యవహరించినట్లు కొంతమంది తెలిపారు. దీనిపై కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చినట్లు బాధితులు తెలిపారు. దీనిపై కొత్తపల్లి ఎస్ఐ స్వామి నాయుడు స్పందిస్తూ ఈ ఘటన పై కేసు నమోదు చేశామని, బీచ్ రోడ్‌లో పెట్రోలింగ్ చేస్తున్నామన్నారు.

ఎన్నికల విధులలో పర్మినెంట్ అధికారులే

గ్రామ వాలంటీర్లను నియమించం

విశాలాంధ్ర- ఉంగుటూరు: ముసాయిదా ఓటర్ జాబితా సవరణలో రాజకీయ పార్టీల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ఏలూరు ఆర్డీవో, ఉంగుటూరు అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఖాజావలి అన్నారు. మంగళవారం ఉంగుటూరు తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజీ పార్టీ ల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు తమ బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవలసిన అవసరం ఉందన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకంతో తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించుకోవడానికి అవసరం ఉందన్నారు. ఇటీవల విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు క్లైమ్ అభ్యంతరాలు తెలియజేయాలని ఆర్డీవో కోరారు.

భీమడోలు నూతన తహసీల్దార్ గా జి.వరహాలయ్య

విశాలాంధ్ర భీమడోలు: భీమడోలు నూతన తహసీల్దార్ గా జి.వరహాలయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా కాకినాడ కలెక్టరేట్, పలుప్రాంతాల్లో రెవెన్యూశాఖలో పలు విభాగాల్లో పనిచేసిన వరహాలయ్య గత ఎన్నికల సమయంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు తహసీల్దార్గా విధులు నిర్వహించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం తహసీల్దార్ వరహాలయ్యకు మండల వీఆర్వోలు, వీఆర్ఏలు, రెవెన్యూ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం భీమడోలు తహసీల్దార్ గా విధులు నిర్వహించి ఏలూరు కలెక్టరేట్కు బదిలీపై వెళ్లిన తహసీల్దార్ ఇందిరాగాంధీని సిబ్బంది సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ షంషూద్దీన్, సివిల్ సప్లై డీటీ మాధవరావు, ఆర్ఐ కిరణ్ కుమారి, మండల సర్వేయర్ ధర్మారావు, మండల వీఆర్వో సంఘ అధ్యక్షులు శంకర్, వెజ్జు వినయ్ కుమార్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేడంగిపాలెం సొసైటీ చైర్మన్గా గణపతిరాజు ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-పోడూరు :మండలంలోని వేడంగి పాలెం కో ఆపరేటివ్ సొసైటీ కి చైర్మన్ గా నియమితులైన కలిదిండి గణపతి రాజు మంగళవారం సొసైటీ కార్యాలయం వద్ద ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గణపతిరాజు మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి, సొసైటీ పరిధిలోని రైతులందరికీ ప్రయోజనాలు చేకూర్చడానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గణపతిరాజును స్థానిక నాయకులు, వైసిపి కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు, బొకేలతో సత్కరించి అభినందించారు పాలకవర్గ సభ్యులు ఆకుమర్తి సుగుణ రావు గుడాల సత్యనారాయణ మండల వైసీపీ నాయకులు కొట్టి రామారావు పేద్ర భక్తాంజనేయులు కొట్టి నాని బళ్ల రాజశేఖర్ తిరుపతి మోజెష్ దూళ్ల కుమార్ దుప్పనపూడి సుబ్బారావు కడలి బసవ హనుమంతు జక్కంశెట్టి హనుమంతు సొసైటీ కార్యదర్శి కొత్తపల్లి రాధాకృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం

విశాలాంధ్ర-ఏలూరు: స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియంలో మహిళా వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో స్టేడియంలో వివిధ ఆటల పోటీలకు శిక్షణ పొందుతున్న స్పోర్ట్స్ హాస్టల్ విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని చేయించి తినిపించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, తిండి గలవారే కండ కలవారిని చిన్ననాటి నుండే పిల్లలకు బలమైన ఆహారాన్ని అందించాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని మహిళ అధ్యక్షురాలు కర్రీ అరుణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ మేరీ మాణిక్యం, ట్రెజరర్ రామ్ సత్యవతి, పద్మావతి, శ్రీలక్ష్మీ, అరుణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్య పెట్టేందుకే శంకుస్థాపనలు

విశాలాంధ్ర -ఏలూరు: గడచిన నాలుగేళ్ళ పది నెలల్లో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్న వాస్తవాన్ని జీర్ణించుకోలేని ఎమ్మెల్యే ఆళ్ల నాని ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టేందుకు శంకుస్థాపనల పేరుతో శిలాఫలకాలను ఏర్పాటు చేస్తున్నారంటూ ఏలూరు టీడీపీ ఇంఛార్జ్ బడేటి చంటి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇటీవల ఏలూరు నగరంలో పలు అభివృద్ధి పనులకు వేసిన శిలా ఫలకాలను టీడీపీ నాయకులు సందర్శించారు. పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు అంటూ ఈ సందర్భంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ... గత నెల 6వ తేదీ నుంచి ఫిబ్రవరి ఒకటవ తేదీ వరకు 24 శిలా ఫలకాలు ఆవిష్కరించారని, ఈ పనులన్నీ ఎప్పుడు ప్రారంభిస్తారు, కాంట్రాక్టర్లకు పనులు అప్పగించారా తదితర వివరాలను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం కమీషన్లకు కక్కుర్తిపడి శిలా ఫలకాలను ఆవిష్కరిస్తున్నారని, ఈలోగా ఎలక్షన్ కోడ్ వస్తే కపట నాటకాలు ఆడి పనులు చేయకుండా తప్పించుకోవచ్చునన్న దుర్మార్గపు పన్నాగం దీని వెనుక ఉందని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

వైయస్సార్ ఆసరా నాలుగో విడత చెక్కుల అందజేత

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : జీలుగుమిల్లి మండల కేంద్రంలోని సొసైటీ ఆవరణలో మంగళవారం వైయస్ఆర్ ఆసరా 4వ విడత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోల వరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు సతీమణి నియోజకవర్గ ఇంచార్జ్ తెల్లం రాజ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆమె అన్నారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి డ్వాక్రా మహిళలకు చేయూతగా నగదు అందజేస్తున్నారని ప్రతి ఒక్క మహిళ వినియోగించుకోవాలని ఆమె కోరారు. మండలంలోని సుమారు మూడుకోట్ల 20 లక్షల రూపాయల చెక్కును మహిళలకు అందించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రానున్న ఎన్నికల్లో పోలవరం నియోజకవర్గంలో అఖండ మెజారిటీతో గెలిపించాలని మహిళలను కోరారు. ముఖ్యమంత్రిగా జగన్ అన్నని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి మహిళపై ఉందని ఆమె అన్నారు. తన భర్త ఎమ్మెల్యే తెల్లం బాలరాజు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ని చూసి తనకు ఓటు వేసి గెలిపించాలని ఆమె అన్నారు. పోలవరం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆమె తెలిపారు. రోడ్లు మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్రస పోచమ్మ. జడ్పీటిసి మల్లం వసంతరావు. సర్పంచ్ సిరి జగదాంబ. వైస్ ఎంపీపీ2 ఉప్పల లలిత కుమారి. వైసిపి మండల కన్వీనర్ చందా ప్రసాద్. మండల సచివాలయాల కన్వీనర్ వనమా రామకృష్ణ. సొసైటీ అధ్యక్షులు బోధ శ్రీనివాసరెడ్డి. కో ఆప్షన్ సభ్యులు బూరుగు ప్రేమ్ కుమార్. కక్కిరాల చక్రి. చిట్టి బొమ్మ శ్రీనివాస్. డి ఆర్ డి ఏ పిడి ఆర్ విజయ రాజు . ఏపీఎం రామారావు మహిళలు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రహదారి నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలి

విశాలాంధ్ర - మొగల్తూరు: శంకుస్థాపన చేసి ఐదు సంవత్సరాలు గడుస్తున్న మొగల్తూరు వెంప రహదారి నిర్మాణం చేపట్టలేదని సిపిఎం నాయకులు నిరసన ప్రదర్శన చేశారు. మంగళవారం స్థానిక గొల్లగూడెం మొగల్తూరు వెంప రహదారి గుంతల వద్ద నిరసన తెలిపిన అనంతరం తహసీల్దార్ భాస్కర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యుడు ఎడ్ల చిట్టిబాబు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వెంప మొగల్తూరు రహదారి కోసం ఆరు నెలలకు ఒకసారి ప్రకటనలు చేయడం తప్ప రహదారి నిర్మాణాన్ని ప్రారంభించలేదన్నారు. ఈ రహదారిపై నిత్యం వేలాదిమంది ప్రయాణికులు జిల్లా కేంద్రం భీమవరం కు వెళ్తుంటారని ఈ రహదారిపై ప్రయాణం సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే రహదారి నిర్మాణాన్ని చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వీరా పాండురంగారావు కొత్తపల్లి నాగరాజు సాంబమూర్తి తదితరులు ఉన్నారు.

పంచాయతీలు నిర్వీర్యం చేస్తే ప్రభుత్వ పతనం తప్పదు

విశాలాంధ్ర- నూజివీడు టౌన్ : పంచాయతీలను నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో పరాభం తప్పదని సర్పంచుల సంఘం నూజివీడు నియోజకవర్గ అధ్యక్షులు,రావిచర్ల గ్రామ సర్పంచ్ కాపా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం సర్పంచుల సంఘం అసెంబ్లీ ముట్టడి పిలుపునిచ్చిన నేపథ్యంలో కాపా శ్రీనివాసరావును నూజివీడు రూరల్ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులతో పాటు ఎన్ఆర్ఈజీఎస్ నిధులను వాడుకున్న దుర్మార్గ ప్రభుత్వం అన్నారు. పార్టీలకతీతంగా చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ప్రభుత్వం ఆపినంత మాత్రాన ఉద్యమం ఆగదన్నారు. సర్పంచుల్లో, ప్రజల్లో దాగి ఉన్న వ్యతిరేకత వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్తారని కాపా హెచ్చరించారు.

కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర -నరసాపురం : యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో కొవ్వలిఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు చైర్మన్ కొవ్వలి రామ్మోహన్ నాయుడు తెలిపారు, ఆయన నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాబ్ మేళా వివరాలను వెల్లడించారు స్థానిక తెలగా కళ్యాణ మండపంలో ఈనెల 10వ తారీఖున నిర్వహించనున్న మెగా జాబ్ మేళా ను యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు మెగా జాబ్ మేళాకు పేరుందిన సాఫ్ట్వేర్ బ్యాంకింగ్,ఫార్మా,తదితర సంస్థలు, కు చెందిన ప్రతినిధులు,ఈ జాబ్ మేళాకు హాజరుకానున్నట్లు తెలిపారు. 5వేల జాబులలో 20% సాఫ్ట్వేర్ రంగానికి, 50% బ్యాంకింగ్ రంగానికి 30% ఫార్మా రంగంలో ఉద్యోగాలు కల్పిస్తున్నం అన్నారు.ఈ జాబ్ మేళా ప్రోగ్రాం కన్వీనర్ గా సిహెచ్ కాశీ విశాలాక్షి మాట్లాడుతూ మెగా జాబ్ మేళా ను యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఇది చక్కటి అవకాశం అన్నారు కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశాన్ని కొవ్వలి ఫౌండేషన్ ఏర్పాటు చేసింది అన్నారు మరిన్ని వివరాలకు ఫోన్ 9849304430 కి సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ముస్కుడి రవి, మండా రామకృష్ణ, సంకు భాస్కర నాయుడు, బర్రె మురళీ, సత్తినేని శ్రీనివాస్, రేవు పద్మారావు, చెల్లబోయిన వాసు, మల్లాడి మూర్తి, వెంద్ర వెంకట నారాయణ, వడ్డీ అకేష్ తదితరులు ఉన్నారు.

వై.యన్.కళాశాలలో సదస్సు

విశాలాంధ్ర-నరసాపురం: స్థానిక వై. యన్. కళాశాల పి.జి . సెమినార్ హాల్లో మంగళవారం "ఓరియంటేషన్ ఆన్ సబ్జెక్టు ఎక్స్పర్ట్ (గ్రూప్)" అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు విశాఖపట్నం లోని ఆంధ్ర యూనివర్సిటీకి చెందిన ఉన్నత్ భారత్ అభియాన్ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. పావని, ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. "గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధించడమే ఉన్నత్ భారత్ అభియాన్ ముఖ్య ఉద్దేశ్యమని, దీనిలో ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందిస్తూ, శాస్త్రీయ పద్ధతిలో గ్రామాల అభివృద్ధిలో భాగంగా, మౌలిక సదుపాయాల కల్పన, మానవ వనరుల అభివృద్ధి, జీవన అవకాశాల మెరుగు వంటి లక్ష్యాల సాధనకు, గ్రామాల సమగ్రాభివృద్ధికి పాటుపడటంలో ఉన్నత్ భారత్ అభియాన్ తో దోహదం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా శ్రీ వై. యన్. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు మాట్లాడుతూ ఉన్నత్ భారత్ అభియాన్ ద్వారా కళాశాలకు రీసెర్చ్ ప్రాజెక్ట్ వచ్చినందుకు ఆనందాన్ని తెలియపరిచారు.

పాలకోడేరు ఎంపిడిఓగా టి.అనూహ్య

విశాలాంధ్ర - పాలకోడేరు : ఎన్నికల బదిలీల్లో భాగంగా కృష్ణా జిల్లా ఘంటసాల మండలం నుంచి పాలకోడేరు మండలానికి టి అనూహ్య బదిలీ అయ్యి మంగళవారం బాధ్యతలుస్వీకరించారు. ఈమె స్వస్థలం విజయవాడ. ఈమె గ్రూప్ 1పరీక్షలు వ్రాసి డైరెక్ట్ గా ఎంపిడిఓ గా సెలెక్ట్ అయ్యారు.తొలుత రెండు నెలల క్రితం కృష్ణా జిల్లా మండలం ఎంపిడిఓ గా ఘంటసాల మండలం లో ఎంపిడిఓ గా చేరి, ఎన్నికల్లో భాగంగా బదిలీ పై వచ్చారు.డీసీసీబీ చైర్మన్ పివిఎల్ నరసింహరాజు, ఎంపీపీ భూపతి రాజు సత్యనారాయణ రాజు (చంటి రాజు) ను, మర్యాద పూర్వకంగా కలిసారు. వీరి వెంట డిప్యూటీ తహసిల్దార్ సూర్యనారాయణ రాజు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎం నాగభూషణం నాయుడు, ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర-వీరవాసరం: సాగు వివరాలను రైతులు తప్పనిసరిగా ఈ-పంటలో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయా ధికారి బిన్నీబాబు సూచించారు. మండల వ్యాప్తంగా 11,600 ఎకరాల విస్తీర్ణంలో రైతులు వరి సాగు చేస్తున్నారని, 70 శాతం మేర రబీ నాట్లు పూర్తయ్యాయని, 6,100 ఎకరాల విస్తీర్ణానికి ఈ- పంట నమోదు పూర్తి చేశామన్నారు. గ్రామ రెవెన్యూ అధికారి తనిఖీ అనంతరం వీటిని రైతుల ఆధార్ సంఖ్యతో అనుసంధానం చేస్తామని ఈ నెల 10వ తేదీ లోపు ఈకేవైసీ పూర్తి చేయాలని, ఈకేవైసీలో నమోదైన వివరాలను ప్రతి రైతు మరోసారి పరిశీలించుకోవాలని ఏవో బిన్నీబాబు తెలిపారు.

రైతులపట్ల చంద్రబాబుది కపట ప్రేమ

విశాలాంధ్ర-టి నరసాపురం: రైతుల పట్ల చంద్రబాబు కపట ప్రేమ చూపిస్తున్నారని వైసిపి ఏలూరు జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వాసిరెడ్డి మధు అన్నారు.కె జగ్గవరం సొసైటీలో విలేకరుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు వ్యవసాయం గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు వుంది అన్నారు. చింతలపూడిలో జరిగిన రా కదలి రా సభలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులను ఉద్దేశించి మాట్లాడినవన్నీ అబద్దాలు అన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయం దండగ అన్నారని గుర్తు చేశారు. చంద్రబాబు తాను అధికారంలో ఉండగా ఆయిల్పామ్ రైతులకు టన్నుకు 18 వేలు ఇచ్చానని, తానే పామాయిల్ రైతులను ఆదుకున్నానని పచ్చి అబద్దాలు చెప్పారని విమర్శించారు. రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణ మాఫీ లు చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని నట్టేట ముంచిన మిమ్మల్ని రైతులు, మహిళలు ఎలా మర్చిపోతారు చంద్రబాబు అంటూ విమర్శలు గుప్పించారు.

సంకల్ప సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-టి నరసాపురం:ఈనెల 10 వ తేదీన అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో జరిగే దళితవాడ ప్రత్యేక పంచాయతీ సాధన సంకల్ప సభను విజయవంతం చేయాలని అంబేడ్కర్ ఇండియా మిషన్ (ఎయిమ్) రాష్ట్ర నాయకులు దూబా విల్సన్, బి నాగేంద్ర, అర్జా సాగర్, జి నాగరాజు లు మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. దళిత గ్రామాలను ప్రత్యేక పంచాయితీ లుగా ఏర్పాటు చేయాలనే నినాదంతో ఎయిమ్ పనిచేస్తుందని వారు తెలిపారు.

మెడ్టెక్ కంపెనీలో ఉద్యోగాలకు 33 మంది ఫార్మసీ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం, సూరంపాలెం ఆదిత్య విద్యా సంస్థలకు చెందిన ఫార్మసీ కళాశాలల నందు బెంగు ళూరుకు చెందిన మెడ్ టెక్ ఫార్మా కంపెనీ నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్మెంట్లో ఆదిత్య ఫార్మసీ కళాశాలకు చెందిన 10 మంది ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి కళాశాలకు చెందిన 23 మంది మొత్తం 33 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు అని వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్ సతీష్ రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 2.80 లక్షల వార్షిక వేతనం లభిస్తుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులను ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్ సతీష్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ డాక్టర్ కె రవిశంకర్, డాక్టర్ డి. సతీష్ కుమార్, ప్లేసెమెంట్ ఆఫీసర్ జి హరి కృష్ణ తదితరులు అభినందించారు.

ఆంధ్రాలో బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వండి

విశాలాంధ్ర - కాజులూరు : ఆంధ్రాలో ఒక్కసారి, కేంద్రంలో మరొకసారి బిజెపి సర్కారుకు అవకాశం ఇవ్వాలంటూ వాల్ రైటింగ్స్ బోర్డులను ప్రతి పోలింగ్ బూత్లో 5 బోర్డులను రాయాలని రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి పిలుపుమేరకు, రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలం దుగ్గుదుర్రులో నియోజకవర్గ కన్వీనర్ దూడల శంకరనారాయణ వాల్ రైటింగ్ బోర్డులను కార్యకర్తలతో కలిసి రాశారు. గ్రామాల్లో కుటుంబాలకు ప్రతి పథకాన్ని కేంద్ర ప్రభుత్వమే అందిస్తుందని, గ్రామస్థాయిలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనికి కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తుందని అలాంటి ప్రభుత్వానికి ప్రజలంతా ఆంధ్రప్రదేశ్లో ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పంపన రాంబాబు, పోలింగ్ బూత్ అధ్యక్షుడు పాట్నీడి సత్తిబాబు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీకి సిద్ధం

విశాలాంధ్ర - సీతానగరం: రాబోయే ఎన్నికల్లో సిపిఐ ఎంఎల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీకి సిద్ధమని రాష్ట్ర కమిటీ సభ్యుడు పలివెల వీరబాబు అన్నారు. మండలంలో మంగళవారం సి పి ఐ ఎమ్ ఎల్ పార్టీ కార్యాలయంలో వీరబాబు విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికలలో సిపిఐ ఎంఎల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాజానగరం నియోజకవర్గం నుండి పోటీకి సిద్ధమని ప్రకటించారు. తూర్పు గోదావరి, కాకినాడ, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 8 నియోజకవర్గాల్లో సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే అభ్యర్థులు పోటీ చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలివెల జ్యోతి, చిట్టి స్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సానా సతీష్ బాబు ఫౌండేషన్ మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - కాకినాడ: కాకినాడ రూరల్లోని గంగనాపల్లిలో సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మంగళవారం నిర్వహించిన శిబిరానికి వందలాది మంది ప్రజలు హాజరై ఉచిత వైద్య పరీక్షలను చేయించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కాకినాడ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం సానా సతీష్ బాబు ఎంతో శ్రద్ధ వహిస్తున్నారని అన్నారు. అందుకోసం సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తు న్నామని చెప్పారు. ప్రజలకు కేవలం వైద్య పరీక్షలు నిర్వహించడంతో సరిపెట్టకుండా వైద్యుల ద్వారా ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా తెలియజేస్తున్నామన్నారు. గంగనాపల్లిలో నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో అవసరమైన వారికి ఔషధాలను కూడా పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

2024 హౌసింగ్ సహాయ ఇంజనీర్ల డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర -రాజమహేంద్రవరం రూరల్ :ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ జిల్లా కి చెందిన 2024 సంవత్సరం హౌసింగ్ సహాయ ఇంజనీర్ల డైరీని ఆవిష్కరణ చేసినట్లు జిల్లా హౌసింగ్ అధికారి జి . పరశురామ్ వెల్లడించారు. మంగళవారం కలక్టరేట్ లోని స్థానిక జిల్లా గృహ నిర్మాణ సంస్థ కార్యాలయం లో డైరీ ని ఆవిష్కారించారు, ఈ కార్యక్రమంలో సహాయక ఇంజనీరు, జనరల్ సెక్రటరీ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ యూనియన్, బి వి వి సత్యనారాయణ మూర్తి , సహాయ ఇంజనీర్లు కె ఎస్ చక్రవర్తి, ఎస్.ఆర్.వి శ్రీకాంత్, ఎస్.ఆర్.ఎస్. శ్రీనివాసు, ఏ.వి రామారావు, డి.ఎస్ . చాంబెర్లిన్, ఏ . వెంకట్రావు తదితర సహాయక ఇంజనీర్లు, హౌసింగ్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - చాగల్లు : ఏ రాజకీయ పార్టీ అయితే వచ్చే ఎన్నికల్లో ఉద్యోగుల ఒపిఎస్ కు మద్దతిస్తుందో దానికే ఓటేస్తామని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాసమూర్తి అన్నారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్ ను యుటిఎఫ్ నాయకులు ఆవిష్కరించి స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద, మండల వ్యవసాయాధికారి కార్యాలయం వద్ద, ఎంపీడీవో కార్యాలయం వద్ద పోస్టర్లను అంటించారు. ఈ సందర్భంగా శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ఇప్పటికే చాలా రాష్ట్రాలు ఒ పి ఎస్ వైపు మళ్లుతున్నాయన్నారు. ఒ పి ఎస్ నినాదం వచ్చే ఎన్నికల్లో జాతీయస్థాయి నినాదం కాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ జనరల్ సెక్రెటరీ పి. రవివర్మ, యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు టి నారాయణమూర్తి పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్యం షాపు తొలగించాలని ధర్నా

విశాలాంధ్ర - అమలాపురం : శ్రీరాంపురంలో ఇళ్ల మధ్య ఉన్న మద్యం దుకాణంను తొలగించాలంటూ జనసేన, టిడిపి ఆధ్వర్యంలో ధర్నా చేశారు. రెండుసార్లు స్పందనలో పెట్టినా స్పందించని అధికారుల తీరు పై స్థానికులు మండి పడ్డారు. ధర్నాలో పాల్గొన్న జనసేన ఇంచార్జి శెట్టిబత్తుల రాజబాబు, టిడిపి నాయకులు వాసంశెట్టి సత్యం. డబ్బులకు ఆశపడి లిక్కర్ డిపో మేనేజర్ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు.

వర్జీనియా పొగాకు రైతుల సమస్యలను పరిష్కరించాలి

టొబాకో బోర్డు చైర్మన్ను కోరిన రైతులు

విశాలాంధ్ర - గోపాలపురం : టొబాకో రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టొబాకో బోర్డు చైర్మన్ సిహెచ్ యశ్వంత్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని గోపాలపురం టూ బాకో బోర్డు ఆధ్వర్యంలో ఉన్న చిన్నాయ గూడెం, వెదుళ్ల కుంట, వాదాలకుంట, కోమటికుంట గ్రామాలలో వర్జినియా పొగాకు తోటలను, టూ బాకో బోర్డు అధికారులు, చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా టొబాకోబోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ డిసెంబర్ నెలలో కురిసిన మిగ్జామ్ తుఫాన్ వల్ల నష్టపోయిన వర్జీనీయ పొగాకు తోటలను పరిశీ లించారు. క్యూరింగ్, ఉత్పత్తి నాణ్యతల గురించి రైతులకు వివరించారు. రైతులు పండించే పొగాకు అంతర్జాతీయ మార్కెట్కు అనుగుణంగా పండించాలని సూచించారు. చిన్నాయగూడెంలో పిన్నమ నేని మధుమోహన్ పొలంలో క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ ఎం. ఆదిశేషయ్య, ఏ ఎస్ ఓ అమూల్ డి. శ్యామ్, దేవరపల్లి ఏఎస్ఓ, జి ఎల్ కే ప్రసాద్, సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ హేమస్మిత తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార యువత భవిష్యత్కు యుద్ధానికి మేము సిద్ధం

విశాలాంధ్ర - కాకినాడ : మత్స్యకార యువత భవిష్యత్ కోసం యుద్ధానికి మేము సిద్ధం కార్యక్రమం కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో స్థానిక 15వ డివిజన్ ఏటిమొగ ముల్లారమ్మ & ధనమ్మ గుడి ప్రాంతంలో బర్రె అప్పారావు ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ముత్తా శశిధర్ మాట్లాడుతూ లోగడ జూన్ 16వ తేదీన తన పర్యటనలో స్టార్ట్ ఏటిమొగ నినాదంతో తమ నాయకులు పవన్ కళ్యాణ్ పిలుపు నిచ్చిన సంగతి అందరికీ తెలిసినదే అన్నారు. దానిని తూచా తప్పకుండా అమలు చేసే బాధ్యత జనసేన పార్టీ తీసుకుంటుందన్నారు స్థానిక యువతకి ఉపాధి కల్పించాలంటూ డిమాండ్ చేసారు. పోర్టులో మత్స్యకార యువతకు ఉపాధి కల్పించే బాధ్యత జనసేనపార్టీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, పెమ్మడి సాంబశివ, పంతాడి సింహాద్రి, ఏ తాతారావు, కర్రి సంతోష్, సాధనాల లోవరాజు, వాసంసెట్టి శ్రీను, వెంకటేష్, రాజశేఖర్, సాయికుమార్, రచ్చ ధనలక్ష్మి చోడీపల్లి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

మహిళను తీవ్రంగా గాయపరిచిన కొండముచ్చు

విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో కర్రి వారి వీధికి చెందిన చేదులూరి సత్యవేణిపై మంగళవారం కొండముచ్చి దాడి చేసి చేతిపై బలంగా గాయం చేసింది. తీవ్ర గాయం కావడంతో ఆమె కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఈ మేరకు విషయంను కాకినాడ ఎంపీ వంగా గీత విశ్వనాథ్ దృష్టి కి జడ్పీటీసీ వులవకాయల తీసుకెళ్లారు. తక్షణం స్పందించిన ఎంపీ గీత జిల్లా ఫారెస్ట్ అధికారులను అప్రమత్తం చేశారు. కొండముచ్చులను పట్టుకుని, బాధితురాలికి న్యాయం చేయాలని ఆదేశించారు. బాపురువాక ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వై బాబురావు, ఎస్ అగ్రహారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పి. లావణ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఓరుగంటి సూర్యకుమారి చక్రి, వైస్సార్సీపీ నాయకులు ఓరుగంటి ప్రసాద్, బదిరెడ్డి కృష్ణ తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి వివరాలు సేకరించారు. అధికారులు కొండముచ్చులను పట్టుకోవడానికి గ్రామంలో గాలింపు చేపట్టారు.

సుమిత్ రామారావు ట్రస్టు సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - రాజోలు : గత తొమ్మిది సంవత్సరాలుగా విద్యార్థులకు,వృద్ధులకు, పేద ప్రజలకు సహాయ, సహకారాలు అందిస్తున్న యలంగి సుమిత్ రామారావు ట్రస్టు సేవలు అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజీ వేమా అన్నారు. ప్రముఖ న్యాయవాది, సోషల్ వర్కర్ యాలంగి రమేష్ కుమారుడు యాలంగి సుమిత్ రామారావు 9వ వర్ధంతిని రాజోలు గాంధీ బొమ్మ సెంటర్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. న్యాయవాది నీతిపూడి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వేమా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేమా మాట్లాడుతూ కార్పొరేట్ కాలనాగుల చేతిలో బలైపోయిన సుమిత్ రామారావు పేరున ఆయన తండ్రి యాలంగి రమేష్ ట్రస్టు ఏర్పాటు చేసి తొమ్మిదేళ్ళుగా ప్రతి పుట్టినరోజు, వర్ధంతికి విద్యార్థులు, వృద్ధులు, పేదలకు సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. అనంతరం రాజోలు ఏరియా ఆసుపత్రిలో రోగులకు పళ్ళు,బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యానవన శాఖ మాజీ డైరెక్టర్ బోనం నాగేశ్వరరావు, ఏరియా ఆసుపత్రి సూపర్ డెంట్ అప్పారి సూర్య నారాయణ, రిటైర్డ్ ఎంఈఓ జొన్నలగడ్డ గోపాల కృష్ణ, నల్లి మోహన్, ఎలిజబెత్ రాణి, యేపుగంటి ఏడుకొండలు, ప్రేమ్ కుమార్, మేడిద శ్రీనివాస్, మెడబల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలలో ఓటర్లు ప్రలోభాలకు లోను కావద్దు

విశాలాంధ్ర - కరప : ఎన్నికలలో ఓటర్లు ప్రలోభాలకులోను కాకుండా పారదర్శకంగా ఓటు వేయాలని ఎంఈఓ టూ పి సత్యనారాయణ పేర్కొన్నారు. కరప మండలం వేములవాడ ఉన్నత పాఠశాలలో క్రమబద్ధమైన ఓటర్ల విద్య మరియు ఎన్నికల భాగస్వామ్యంపై ఓటర్లకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని పి సత్యనారాయణ తెలిపారు. 18 సంవత్సరాల నిండిన వయోజనులందరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. త్వరలో రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ఓటర్లు తమ అమూల్యమైన ఓటును నిజాయితీగల నాయకులను ఎన్నుకునేలా ప్రతి ఒక్కరు నిజాయితీగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ శ్రీనివాసు సిఆర్పి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - పెద్దాపురం : సబ్ డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణపై సిబ్బంది ప్రత్యేక నిఘా ఎంతో అవసరమని పెద్దాపురం డిఎస్పీ లతాకుమారి అన్నారు. స్థానిక డిఎస్పీ కార్యాలయంలో మంగళవారం డివిజన్లోని ఆయా సర్కిల్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలతో క్రైం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ లతాకుమారి మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక అవసరమన్నారు. నేరాల అదుపులో ఉంచేందుకు సిబ్బంది కృషి చెయ్యాలన్నారు. మీ మీ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని డిఎస్పీ ఆదేశించారు. అనంతరం స్టేషన్ వారీగా ఉన్న కేసుల పురోగతిపై ఆమె సమీక్ష నిర్వహించారు. తొలుత పెద్దాపురం ఎస్ఐ సురేష్ జన్మదినం సందర్భంగా డిఎస్పీ కార్యాలయంలో సురేష్ చేతుల మీదుగా కేక్ను కట్ చేశారు. ఈ సమావేశంలో సీఐ రవికుమార్: డిఎస్పీ కార్యాలయ ఏఎస్ఐ కృష్ణతో పాటు ఆయా సర్కిల్ సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : రాష్ట్ర మహిళల ఆర్థికంగా అభివృద్ధి చెందడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం అని ప్రత్తిపాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక కోనేటి బడి ఆవరణలో డ్వాక్రా మహిళకు 4వ విడత ఆసరా చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా వరుపుల మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల హామీలో భాగంగా డ్వాక్రా మహిళలకు 4 విడతలుగా రుణమాఫీ చేశారని అన్నారు. ఈ సభలో 516 డ్వాక్రా సంఘాలకు చెందిన 4980 మంది మహిళలకు 4.49 కోట్ల రూపాయల చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య, వైస్ చైర్మన్ శిడగం త్రివేణి వెంకటేశ్వరరావు, మసిరపు బుజ్జి నాగేశ్వరరావు, కౌన్సిలర్లు దళే కిషోర్, సామంతుల హైమావతి సూర్య కుమార్, సుంకర హైమావతి రాంబాబు, కోరాడ రామలక్ష్మి ప్రసాద్, సుంకర సుబ్బారావు, దేగల శేషారత్నం, కో ఆప్షన్ సభ్యులు దాకమర్రి వెంకటరమణ కుమారి, వాగు బలరాం, షేక్ హుస్సేన్, ఏఎంసీ డైరెక్టర్ ఫైల విజయ్, సిహెచ్ సి చైర్మన్ జువ్వెన వీర్రాజు, వైసిపి నాయకులు ఉన్నారు.